AP 4PG 02 04 2025 WEDNESDAY qxp_Layout 1 01-04-2025 09:57 PM Page 1




అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం శ్రీ సత్యసాయి 5

బుధవారం 02 ఏప్రిల్ 2025



# శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న బృందాలు..

పుట్టపర్తి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి యాప్ బృందాలు మహిళల బాలికల భద్రత కొరకు ప్రవేశపెట్టిన శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు

ఈరోజు జిల్లా వ్యాప్తంగా మహిళలకు బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ పై శక్తి బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు.

అత్యవసర సమయంలో మహిళలు శక్తి %బూబూ% యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మంగళవారం మహిళా పియస్ డిఎస్పీ ఆదినారాయణ ,పర్యవేక్షణలో శక్తి బృందా కళాశాల విద్యార్థినులకు , బస్టాండు రైల్వేస్టేషన్లో , మార్కెట్ ప్రధాన కూడలిలో మహిళలకు ,శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.

ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు.

ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు.

దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు.

అంతేకాకుండా ఈ యాప్ లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చున్నారు.





మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.

శక్తి టీం యొక్క పనితీరు, శక్తి యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112, 181, చైల్డ్ లైన్ 1098 , సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెం 1930 యొక్క ఉపయోగాలు ,జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలల్లోనే విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు సైబర్ నేరాలు, వంటి వాటిపై శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి బృందాలు పోలీస్ అధికారులు ,సిబ్బంది అవగాహన చేస్తున్నారు.

# ప్రచారం ఉరవకొండంత ఫలితాలు గోరంత



ఉరవకొండ, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

ఫలితం ఇవ్వని పనులకు కొందరు విపరీతమైన ప్రచారం కోసం వెంపర్లాటం విమర్శలకు తావిస్తోంది. అసలే వేసవికాలం ప్రజలునీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మొక్కలు నాటడం వెనక అసలు రహస్యం బోధపడుతోంది. నాటిన మొక్కలకు మీరెవరు అందిస్తారు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతోంది. గత ఏడాది ఇదే తత్వసాగింది. ఎన్ని మొక్కలు నాటారు అవి ఎన్ని బతికి బట్ట కట్టాయి వెల్లడంచాల్సిన అవసరం ఉంది. ఒకటి రెండు మొక్కలు నాటి విపరీతమైన ప్రచారం పొందటం సబబు కాదు.

జంతు జాలానికి నీరంధక సతమతమవుతున్నాయి. అటు పశుసంవర్ధక శాఖ అధికారులు గానీ, ఇటు అభివృద్ధి కాముకులు గాని నీటి తొట్టెలు నిర్మించి తద్వారా పశువుల దాహార్తిని తీర్చిన దాఖలాలు మచ్చుకైనా లేవు. పశుసంవర్ధక శాఖ మొద్దు నిద్రలో జోగుతుంది.

తమ కూతురు పుట్టిన రోజు వేడుక సందర్భంగా ఓ సంస్థ నిర్వాహకుడు తన దుకాణం ముందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. తమ దుకాణానికి వచ్చే లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసుకొని దానికి చలివేంద్రం ముసుగు తగిలించారు. పట్టణంలో ప్రముఖ కూడళ్ళు ఎన్నో ఉన్నాయి. అక్కడ చలివేంద్రాలు ఈ సంస్థ వారు ఏర్పాటు చేయలేదు. కేవలం ప్రచారమే ధ్యేయంగా కోహనా సేవలనుందిస్తూ ప్రచార లబ్ధి పొందటం విమర్శలకు తావిస్తోంది.

ఇది ఇలా ఉండగా పంచాయతీ స్థలంలో అప్పనంగా భవనాలు నిర్మించుకొని తద్వారా వేలాది రూపాయలు బాడుగుల అందుకుంటున్న విశ్రాంతి ఉద్యోగులది సైతం అదే బాటలో పయనిస్తున్నారు. 55 వేల పట్టణ జనాభా కలిగిన ఉరవకొండలో విశ్రాంతి గృహ సమీపంలో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆ ఉద్యోగులు ప్రచారం పొందుతున్నారు.

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలంలో కనుచూపుమేరలో పచ్చదనం కనిపించదు. మరి అక్కడ మొక్కలు నాటి హరిత వనా న్ని ఏర్పాటు చేస్తే ప్రజలు హర్షిస్తారు. అలాగే మూగజీవులు ఆహారం కోసం, దాహార్తి కోసం వెంపర్లాడుతున్నాయి. అయినా అధికారులు అభివృద్ధి కామకులు చోద్యం చూస్తున్నారు.

గోరంత సేవ చేసి ఉరవకొండంత ప్రచారం పొందాలనుకున్న కుహనా సేవకుల ప్రచారాన్ని పట్టణ ప్రజలు తిప్పి కొడుతున్నారు. నిజమైన సేవకులకు, ప్రకృతి పర్యావరణ ప్రేమికులను ఎవరైనా ప్రేమిస్తారు స్వాగతిస్తారు. అంతేగాని సో కాల్డ్ సేవకుల సేవలను ముక్తకంఠంతో ప్రజలు ఖండిస్తున్నారు.

# ఎమ్మెల్యే ఎంపీ నిధులతోగుత్తి కోటను అభివృద్ధి పరచండి - హరిత హెూటల్ ఏర్పాటు డిమాండ్..- వై.రాజశేఖర్ రెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

ఎంతో చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరచటంలో పాలకులు విస్మరించారు. ఎంపీ ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో తక్షణమే గుత్తి కోటను పునరుద్ధరించరాలని కోట పరిరక్షణ సమితి అధ్యక్షులు వై రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటపై పార్కులు హరితహెూటల్ ఏర్పాటు చేయాలని రాజశేఖర్ రెడ్డి అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానిధులతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కితాబిచ్చారు. గుత్తి కోట చరిత్రను విస్మరిస్తే నాయకులకు పుట్టుగతులు ఉండవన్నారు.. కోట ప్రాంతంలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గెలిచిన ఎమ్మెల్యే ఎంపీ అత్యంత పురాతనమైన గుత్తి కోటను అభివృద్ధి పరచాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించాలని అన్నారు.అత్యంత పురాతనమైన అద్భుతమైన శిల్పకళా కోటగోడ పురాతనమైన దేవాలయాలు గుర్రపు ఏనుగు సాలాలను అభివృద్ధి పర్చాలన్నారు.

రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరిస్తే టూరిజం అభివృద్ధి పెరుగుతుంది అన్నారు.

గుత్తి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల మేర గుత్తి కోట ను సూచిస్తూ కోటపైన పురాతన కట్టడాల చరిత్రను వివరిస్తూ బోర్డులను గుత్తి కోట పైన నీళ్ల కోట వద్ద పార్కులు పడిపోయిన కట్టడాలను పునర్నిర్మితం చేసి హరిత హెూటల్ ఏర్పాటు చెయ్యండి అన్నారు.

కోటపైన రోప్ వే ఏర్పాటు కోసం ఇంతకముందే ప్రతిపాదనలు పంపారు కనుక వాటిని అమలు చేయమన్నారు .కోటపైన అనేక కట్టడాలు కూలిపోతున్నాయి వాటిని మరమ్మతులు చేసి పునర్నిర్మాణం చేయాలన్నారు.కోట వైభవాన్ని తెలుపుతూ చరిత్ర పుస్తకాల్లో చేర్చలన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కాశీ రావు సలహాదారుడు గురుశంకర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# 33 వ వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు పంపిణీ





తాడిపత్రి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారి సూచనల మేరకు పట్టణంలోని నందలపాడు లో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, పెన్షన్లను సచివాల సిబ్బంది ద్వారా తెలుగుదేశం పార్టీ 33 వ వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పింఛన్లను పంపిణి చేశారు. మందలపాడు లో మొత్తం 323 పెన్షన్లు. దానిలో వృద్ధాప్య వితంతు పెన్షన్ లు 246, 15000 రూపాయల ప్రకారం నలుగురు డిఎంహెచ్ఓ పెన్షన్లు, 58 వికలాంగుల పెన్షన్లు, మొత్తంగా రు 14, 75,500 పంపిణీ చేయడం జరిగినది కౌన్సిలర్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శ్రీనివాసులు, సిబ్బంది రామయ్య, భాను, శిల్ప, ఇజ్రాయిల్, రామాంజినేయులు, ఓబిలేసు పాల్గొన్నారు

# గాయపడిన విద్యార్థిని శ్రావణి నీ పరామర్శించిన ఎంపీపీ

ఆత్మకూరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థిని శ్రావణిని మంగళవారం రోజున మండల ఎంపీపీ సుబ్బర హేమలత తో పాటు (విద్యార్థిని శ్రావణి తల్లి) వేపచెర్ల తండా గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి పరామర్శించారు. అనంతరం ఎంపీపీ, సర్పంచ్ జరిగిన ఘటనపై బాలికను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో శ్రావణి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తుండగా అక్కడ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం పరీక్ష కేంద్రం చీఫ్ వ్యవహరిస్తున్న శ్రీనివాస ప్రసాద్ శ్రావణిని విచక్షణారహితంగా కొట్టడంతో గాయపడిన విద్యార్థిని పరామర్శించారు. బాలిక అని కూడా చూడకుండా ఎముకలు విరిగేలాగా కొట్టడం చాలా దారుణమని ఎంపీపీ అన్నారు. అనంతరం ఎస్ఓ లీమారోస్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష



కేంద్రంలో పరీక్షల రాస్తుండగా శ్రావణి కి జరిగిన ఘటనపై తమ (ఎస్ ఓ ) కు సమాచారం అందిన వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పబ్లిక్ పరీక్షా కేంద్రానికి హుటా హుటిన చేరుకుని జరిగిన ఘటనపై హెడ్మాస్టర్ శ్రీనివాస ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు లీమరోస్ తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని ఉపాధ్యాయులు జాగ్రత్త గా వ్యవహరించాలని తమరు కూడా వారికి చెప్పామని కేజీబీవీ ఎస్ ఓ లీమరోస్ ఎంపీపీ తో వివరించారు.

# సహా దరఖాస్తుదానికి తిక మక సమాచారం

ఉరవకొండ , ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

సమాచారం కోరిన దరఖాస్తుదారునికి సంబంధిత ముగ్గురు అధికారులు వేరు వేరు సమాధానాలు ఇచ్చి లబ్ధిదారునికి తికమక పట్టించారు. దీంతో దరఖాస్తుదారుడు నివ్వేర పోయారు. లబ్ధిదారుడు తలబాదుకున్నారు.

విడపనకల్ మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన సహ దరఖాస్తుదారుడు కురువ లక్ష్మీనారాయణ సర్వే నంబర్ 332డీ -1 కురువ నాగమ్మకు సంబంధించిన భూ సమాచారాన్ని తేదీ 5 -3 -20 25 నాడు అడిగారు. అయితే పౌర సమాచార అధికారి విడపనకల్ వారు తమ కార్యాలయంలో రికార్డులు లేవంటూ అసంబద్ధ, బుకాయింపు,సమాధానాలు ఇచ్చారు. దీనితో సంతృప్తి చెందని దరఖాస్తుదారుడు లక్ష్మీనారాయణ ప్రథమ అప్పీలు అధికారి గుంతకల్ ఆర్డీవోను 15-3-2025 ఆశ్రయించారు. స్పందించిన ఆయన ఈనెల 19- 4 -25 తేదీన ఉదయం 11 గంటలకు హాజరు కమ్మని ఆదేశాలిచ్చారు. ఉరవకొండ తాసిల్దార్ గుంతకల్ ఆర్డీవో ఎదుట హాజరుకావాలని ఇచ్చిన లేఖాంశంలో పేర్కొన్నట్లు లబ్ధిదారుడు తెలిపారు. దీంతో ఆయన కంగు తిన్నారు. తనకు సమాచారం కావాలని పౌర సమాచార అధికారిని కోరగా రికార్డులు లభ్యం కావని ఒకరు, రికార్డులు ఉన్నాయని మరొకరు, సమాచారం అడిగిన దరఖాస్తుదారునికి విచారణకు తమ ఎదుట హాజరు కమ్మని ఆర్డిఓ ముగ్గురు వేర్వేరు పొంతన లేని సమాధానాలు ఇవ్వటంతో దరఖాస్తుదారుడు నిర్ఘాంత పోయారు.

కోరిన సమాచారం నిర్దిష్ట గడువులోగా అనగా 30 రోజుల్లో ఇవ్వాలి. ఇవ్వని పక్షంలో బాధిత లబ్ధిదారుడు ప్రథమ అక్పీలు అధికారిని ఆశ్రయిస్తారు. అంతేగాని దరఖాస్తుదారుడు విచారణ అధికారి ఎదుట హాజరు కావలసిన అవసరం లేదు. స.హ చట్టంలో సమాచారం ఇవ్వాలి లేదా ఆప్పీలు అధికారి ఇప్పించాలి, ఈ రెండు చేయకుండా విచారణకు సహదరకాస్తుదారున్ని సంబంధంలేని ఉరవకొండ తాసిల్దార్ ను హాజరుకావాలని ఆదేశించటం కొస మెరుపు. అధికారులు సహ చట్టానికి తూట్లు గడుస్తున్నారు. ఒక సమాచారం అడిగితే మరొక సమాచారం ఇవ్వటం. తప్పుడు సమాచారం ఇవ్వటం ఇక్కడ పరిపాటి అయింది. నిర్దిష్ట గడువు ముగిసినప్పటికీ సమాచారాన్ని ఇవ్వటం, అరకొర సమాచారం అందించటం అధికార దుర్వినియోగానికి పాల్పటం హరా మామూలు అవుతోంది. ఆలస్యంగా సమాచారం అందిస్తే ప్రతిరోజు ఆలస్యానికి 150 రూపాయలు చొప్పున చెల్లించాలి అని చెబుతోంది. తప్పుడు సమాచారం అందించిన పౌర సమాచార అధికారులపై క్రిమినల్ చర్యలు సైతం తీసుకోవచ్చు. ఏది ఏమైనాప్పటికీ అధికారుల్లో పారదర్శకత జవాబుదారీతనం లోపించి సహ చట్టానికి అధికారులు అడుగడుగునా తూట్లు పొడుస్తున్నారు.

సహ కమిషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు



AP 4PG 02 04 2025 WEDNESDAY qxp_Layout 1 01-04-2025 09:57 PM Page 2



## ముగిసిన పది పరీక్షలు ఆనందంలో విద్యార్థులు



యాడికి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

యాడికి మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం నాటితో ప్రశాంతంగా ముగిశాయి. ఏడాది పాటు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూ పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు చివరి పరీక్ష పూర్తవడంతో పరీక్షా కేంద్రాల నుండి బయటికి వచ్చి ఈలలు, కేకలతో ఆనందంతో సందడి చేశారు. వార్షిక పరీక్షల కోసం గత కొన్ని నెలల నుంచి పట్టుదలతో కష్టపడి చదివి పరీక్షలు రాయడం జరిగిందని నేటితో పరీక్షలు ముగియడంతో ఇక ఎంజాయ్ అని అంటూ పలువురు విద్యార్థుల ఆనందానికి అంతులేకుండా పోయింది, విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు, తీపి జ్ఞాపకాలుగా గుర్తించుకునేందుకు సెల్ఫీలు తీసుకున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అంటూ ఆనందం వ్యక్తం చేశారు

## శ్రీ పెద్దమ్మ గుడి దగ్గర హలాల్ నిషేధం



యాడికి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ గుడి దగ్గర హలాల్ నిషేధిస్తూ ప్రతి హిందువు అమ్మవారికి హిందూ సంప్రదాయం ప్రకారం జంతు బలులు ఇచ్చారు. యాడికి పట్టణ ప్రజలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల అందరి సహకారంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వి హెచ్ పి సభ్యులు తెలిపారు. ఉగాది పారువేట సందర్భంగా మంగళవారం అమ్మవారికి జంతు బలులు ఇవ్వడానికి చాలా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కొందరు హిందూ సంప్రదాయాన్ని పాటించగా, మరికొందరు హలాల్ ని చేయాలని పట్టుబట్టగా అక్కడ ఉన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆలయ కమిటీ వారు తదితరులు వారికి హిందూ సంప్రదాయం గురించి వివరించగా వారు కూడా హిందూ సంప్రదాయం ప్రకారం జంతు బలులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ మాకు సహకరించినటువంటి పెద్దలందరికీ మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన యాడికి సీఐ ఈరన్నకు వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు

## పౌరాణిక నాటక కళాకారులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 50000 రూ లు వితరణ



ఆత్మకూరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం నందు గత రాత్రి పౌరాణిక నాటకం ఏర్పాటు చేయగా నాటకానికి హాజరై పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పౌరాణిక నాటకానికి ఖర్చులకు గాను 50000 రూపాయలు స్థానిక నాయకులకు అందించి కళాకారుఅందరికీ టైటానిక్ చేతి గడియారాలు బహుకరించి నాటకాన్ని తిలకించి తిరిగి మంగళవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పోతలప్ప స్వామికి గావులు కార్యక్రమం నిర్వహించగా ఆత్మకూరు మండల నాయకులు స్థానిక గ్రామ నాయకులతో కలసి తెదేపా సీనియర్ నాయకులు బాలాజీ పోతలప్ప స్వామిని దర్శించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమయ్య గారి ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన విందులో పాల్గొని నాయకులు కార్యకర్తలతో కలసి గ్రామంలో పర్యటించారు.

## తాడిపత్రి ఎమ్మార్వోకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కోటేగంటి నబి రసూల్



తాడిపత్రి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణ ఎమ్మార్వో పి రజాక్ వలిని ఆయన చాంబర్లో విరామం సమయంలో మర్యాదపూర్వకంగా కలసి పవిత్రమైన రంజాన్ పండగ ఈద్ ముబారక్ అని ఆప్యాయంగా తెలియజేసి ఆలింగనం చేసుకొని నూర్ భాషా ముస్లిం (దూదేకుల) కులంలో ఎమ్మార్వో ఉండడం చాలా అరుదు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన కోటేగంటి నబి రసూల్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మరియు నూర్ భాషా ముస్లిం యొక్క సభ్యులు అందరూ కలవడం జరిగింది

## అమ్మాయికి మెరుగైన వైద్యం అందించేలా చూస్తా...



అనంతపురం జిల్లా కంబదూరు మండలం అందేపల్లి గ్రామానికి చెందిన అమ్మాయి బేబీ గత నెలలో ప్రమాదానికి గురైందని స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని కలసి సమస్య వివరించగ వెను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అమిలినేని గారు సూపర్ స్పెషల్ ఆసుపత్రి వారితో మాట్లాడి అమ్మాయి త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ చేసి చెప్పడం జరిగింది.. అలాగే అమ్మాయి ఆసుపత్రికి వెళ్లేందుకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు...

కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆత్మకూర్ జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి



ఉరవకొండ, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాస్తున్న గిరిజన బాలిక శ్రావణి బాయ్ ని ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ శ్రీనివాస ప్రసాద్ కర్రతో చేయి ఎముక విరిగేలాగా చితకబాదారు. అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాలని బంజారా సంఘం ప్రతినిధి ఎస్కే సుబ్రహ్మణ్యం నాయక్ డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి పరీక్ష రాస్తున్న వేపచెర్ల ఎగువ తండాకు చెందిన రవి నాయక్ కుమార్తె శ్రావణి బాయ్ ఎగ్జామినేషన్ సెంటర్ చీఫ్ శ్రీనివాస ప్రసాద్ ఆ కారణంగా కర్రతో చేయు ఎముఖ విరిగేలాగా కొట్టారని దీన్ని తీవ్రంగా ఖండిస్తూ హెచ్ఎం పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అలాగే అనంతపురం జిల్లా కురుగుంట ఎగ్జామినేషన్ సెంటర్లో ఇలాంటి సంఘటన జరిగిందని బాలికలు బాత్రూం కి వెళ్లి వస్తుండగా అనవసరంగా అర్ధగంట సేపు నిలిపి పరీక్షకు అంతరాయం కల్పించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు ఇటీవల గిరిజనులపై అకారణంగా వేధించడం పరిపాటయిపోయినదని సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పైన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్స్ కార్యక్రమం



పెనుగొండ, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేస్తున్న పారంపాండ్స్ ను జిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పెనుగొండ రూరల్ పరిధిలోని రా0పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పలు పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తో మరియు

డ్వామా ఏపీ పీడితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. పంచాయతీ గ్రామంలో నిర్మించిన మినీ గోకులాలను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడం లోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ పాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చుని. నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించు కోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారం పాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాబాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం పాండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. ఎంత మంది రైతులు వచ్చినావారందరూఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను జిల్లా కలెక్టర్ మంజూరుచేస్తారని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆదెమ్మ ఫారం పాండును పరిశీలించారు, అనంతరం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారు పరిశీలించారు, అంజనప్ప, గంగమ్మ, రత్నమ్మ, లబ్ధిదారులు పింఛన్ ముచ్చటించారు. అనంతరం అరుణ ఆమె గోకులం షెడ్ను పరిశీలించారు, పశువులు తాగునీటి తొట్ల నిర్మాణం కార్యక్రమానికి పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పిడి నర్సయ్య, సెరికల్చర్ జీడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అక్కమ్మ దేవతలకు కొత్త వెండి కలశం సమర్పణ



ఉరవకొండ, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం ప్రజల ఆరాధ్య దైవం శ్రీ అక్కమాంబ దేవత ఆలయానికి కొత్త వెండి కలశాన్ని భక్తులు సమర్పించారు. దేవరింటి వంశానికి చెందిన లయన్ బోయ మాచన్న, తలారి లక్ష్మక్క దంపతులు తమ ఇష్టదైవమైన శ్రీ అక్కమ్మ దేవతకు భక్తిశ్రద్ధలతో ఈ కలశాన్ని తయారు చేయించి ఆలయానికి అందించారు. నాయకనట్టి పట్టణంలోని ప్రముఖ శిల్పులు శాస్త్రీయ పద్ధతిలో ఈ కలశాన్ని రూపొందించారు. పూజారి మంగప్ప, పూజారి ఈశ్వరప్పల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా జీవకళలు నింపిన ఈ కలశాన్ని ఆలయానికి తీసుకువచ్చారు. శ్రీ అక్కమ్మ గార్ల తిరుణాల ఉత్సవంలో భాగంగా, సోమవారం నాడు ప్రత్యేక కళశాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గారి నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కళశాన్ని ఊరేగింపుగా ఆలయానికి తరలించి భక్తుల దర్శనార్థం ఉంచారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక అభిషేకం చేశారు. ఈ పవిత్రమైన ఉత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తజనం ఈ వేడుకలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల విశ్వాసాన్ని మరింత దృఢపరిచేలా ఈ కళశ సమర్పణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది అని ఆలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్దపేట గ్రామంలో బండలాగుడు పోటీలు





యాడికి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

యాడికి మండలం పెద్దపేట గ్రామంలో ఉగాది పండుగ అనంతరం గ్రామంలోని శ్రీ సంజీవరాయ స్వామి దేవస్థానం తరపున జూనియర్ విభాగ వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి సాధించినవారు కే చిన్నారెడ్డి వృషబాలు గెలుపొందగా, వీరికి 20వేల రూపాయలు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు అందజేశారు. రెండో బహుమతి చల్లా వెంకటరాముడు వృషభాలు గెలుపొందగా వీరికి 15వేల రూపాయలు నాగార్జున అందజేశారు. యాడికి మండలం ఈరన్నపల్లి నాగార్జున వృషభలు మూడో బహుమతి గెలుపొందగా వీరికి వెంకట నాయుడు, భాష పదివేల రూపాయలు అందజేశారు. తాడిపత్రి టౌన్ నాలుగో బహుమతి ఎస్ రామకృష్ణారెడ్డి, చంద్రాయుని పల్లి ఐదో బహుమతి గెలుపొందారు. నాగరాజు వీరన్నపల్లి ఆరో బహుమతి నజీర్ బాషా పెద్దపేట వృషభలు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, రమణప్ప, నాగార్జున, బ్రహ్మానందరెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

## నీలకంఠ జన్మదిన వేడుకలను జరుపుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు





యాడికి, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

యాడికి మండల బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ జన్మదిన వేడుకలను యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్లో నీలకంఠ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, వేలూరు వినయ్, వెలిగండ్ల ఆదినారాయణ, గండికోట లక్ష్మణ్, కోడూరు నీలకంఠరెడ్డి, ఆకుల సురేష్, శేఖర్, పామిశెట్టి చౌదయ్య, లింగం చంద్రశేఖర్, గుండా ఓబులేసు, తిరుమలేష్, శివప్రసాద్, కుందా లక్ష్మీనారాయణ, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి 25116 రూ లు విరాళాన్ని అందజేసిన కొండపల్లి రామ్మూర్తి



కూడేరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి పురాతన కాలం నాటి రథం శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తుల సహకారంతో స్థానిక గ్రామ పెద్దలు నూతన రథ నిర్మాణానికి సంకల్పించారు.దానితో ఏప్రిల్ లో జరగబోయే శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నూతన రథ నిర్మాణా పనులు చురుగ్గా సాగుతున్నాయి. శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో కూడేరు గ్రామానికి చెందిన కొండపల్లి రాజగోపాల్ కుమారుడు కొండపల్లి రామ్మూర్తి శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి 25116 రూ ల విరాళాన్ని గుడి ఆవరణంలో స్థానిక గ్రామ ప్రజలకు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా కొండపల్లి రామ్మూర్తి కి ఆలయ సన్నిధి తో శాలవాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇప్పేరు తిరుపతయ్య,కుమ్మర వెంకటరమణ, అంకే సంగప్ప,అంకే రమేష్, మల్లికార్జున, చాకలి ఈశ్వరయ్య, ఆమిద్యాల రాము, తదితరులు పాల్గొన్నారు

## అరవకూరు లో బొడ్రాయికి బోనాల సమర్పణ



కూడేరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో మంగళవారం రోజున స్థానికులు భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి పెద్ద ఎత్తున బోనాలు ను సమర్పించారు. ఉగాది పండుగ సందర్భంగా గ్రామ నడి మధ్యలో వున్న బొడ్రాయి దగ్గర కు బోనాలు తో వచ్చి ఊరేగింపు తో గ్రామ దేవుళ్ళు అయినటు వంటి పోతులయ్యస్వామి. పెద్దమ్మస్వామి. మరెమ్మ స్వామి. కుంటేమ్మస్వామి.ముత్యాలమ్మ స్వామి. సుంకలమ్మస్వామి వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేజీబీవీ లెక్చరర్ లీలావతి



ఆత్మకూరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రం లో కేజీబీవీ ఉపాధ్యాయురాలు లీలావతి మంగళవారం రోజున మురళీకృష్ణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నీకు దేవుడు ఎల్లప్పుడూ సర్వారోగ్యాలను ప్రసాదించాలని చిరునవ్వుతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కేజీబీవీ ఉపాధ్యాయురాలు లీలావతి ఆకాంక్షిస్తూ హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మరుట్ల విద్యుత్ సబ్స్టేషన్ నందు అలారం బెల్లులు అమర్చండి



కూడేరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం మరుట్ల రెండో కాలనీ గ్రామంలో ప్రభుత్వం విద్యుత్ సబ్స్టేషన్ ఉన్నది, ఈ సబ్ స్టేషన్ లో గత మూడు సంవత్సరాల నుంచి కరెంట్,పిడట్రిప్ అయినప్పుడు అలారం(బెల్లులు) ఆల్ ఫ్రీడర్స్ అలారం పనిచేయడం లేదని విద్యుత్ సబ్స్టేషన్ ఆపరేటర్స్, కన్స్యూమర్స్ వాపోయారు,కావున విద్యుత్ జిల్లా మండల అధికారులు ఎస్సీ ,డిఈ, ఏడి,ఏఈ, వెంటనే స్పందించి మరుట్ల రెండవ కాలనీ విద్యుత్ సబ్స్టేషన్ లో అలారమ్స్ ను ఆల్ ఫీడర్స్ అలారమ్స్ ను వెంటనే మరమ్మతులు చేయించి మరుట్ల రెండో కాలనీ విద్యుత్తు సబ్ స్టేషన్ లో రైతులు ఇబ్బంది ఎదురుకోకుండా చూడవలసిందిగా కోరుచున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



కూడేరు, ఏప్రిల్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీవీబీ బాలికల పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలుగా పదవ తరగతి పరీక్షలను నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో ఈ సంవత్సరం ఎలాంటి అవతవకలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు . రెండు పరీక్షా కేంద్రాలలో 286 మంది విద్యార్థులు సోషల్ పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హా హాజరు అయినట్లు తెలిపారు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన ఇన్విజిలేటర్లులకు, ఎగ్జామినేషన్ చీఫ్ , మెడికల్ సిబ్బందికి, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తే నిర్వహించిన కూడేరు సీఐ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

AP 4PG 02 04 2025 WEDNESDAY qxp_Layout 1 01-04-2025 09:57 PM Page 3











# బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిన్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సు–ఉయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

# కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్



కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. “కనీసం కాఫీ అలవాటు కూడా లేదు” అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 దయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 దయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా దయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం దయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. “కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు” అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

# టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా – పావు కిలో
బిర్యానీ ఆకు – ఒకటి
అల్లం తరుగు – అరస్పూను
పచ్చిమిర్చి – ఒకటి
ఉప్పు – రుచికి సరిపడా
గరం మసాలా – అర స్పూను
వెల్లుల్లి తరుగు – అర స్పూను
జీలకర్ర – అర స్పూను
నూనె – ఒక స్పూను
కొత్తి మీర తరుగు – ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస–న్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

# తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు






తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

# యంగ్ బ్యూటీలకు కాజల్ అగర్వాల్ ఛాలెంజ్.. లేట్ వయస్సులోనూ ఇలా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తెలుగు ప్రేక్షకులను ఎంతలా అలరించిందో తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల పాటు చలన చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా కనిపిస్తోంది. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే వస్తోంది. 'లక్ష్మి కళ్యాణం', 'చందమామ' వంటి చిత్రాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రాలతోనే ఆడియెన్స్ నుంచి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. తన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. కాజల్ అగర్వాల్ ముంబైలో పుట్టి పెరిగినప్పటికీ టాలీవుడ్ చిత్రాలతోనే మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మహారాష్ట్రలోని బాంబే పట్టణంలో ఈ బ్యూటీ 1985 జూన్ 19న జన్మించింది. వాళ్ల తండ్రి విజయ్ అగర్వాల్ బిజినెస్ మ్యాన్ కావడం విశేషం. ఇక కాజల్ అగర్వాల్ కు తన పోలికలతోనే ఉన్న చెల్లి నిషా అగర్వాల్ కూడా ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె కూడా తెలుగులో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

ఇదిలా ఉంటే.. కాజల్ అగర్వాల్ టాలీవుడ్ లోనే కాదు సౌత్ లోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన సంగతి తెలిసిందే. ఆమె నటనకు దక్షిణాది ఆడియెన్స్ ఎంతో ఫిదా అయ్యారు. టాలీవుడ్ లోని స్టార్ హీరోలు ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, రవితేజ, రానా దగ్గుబాటి... మెగా స్టార్ చిరంజీవితోనూ కూడా నటించే ఛాన్స్ దక్కించుకుంది. బడా హీరోలకు ధీటుగా నటించి మెప్పించింది. తెలుగులోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ అలరిస్తోంది. అయితే, కాజల్ అగర్వాల్ వరుస సినిమాలతో ఓవైపు ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. తన ఫ్యాన్స్ కు ఎప్పుడూ టచ్ లోనే ఉంటూ తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే స్టన్నింగ్ లుక్ లో మెరుస్తూ మైండ్ బ్లాక్ చేస్తోంది. లేట్ వయస్సుల్లోనూ ఈ హీరోయిన్ గ్లామర్ మెరుపులు మెరిపిస్తోంది. కాగా తాజాగా తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ ఫొటోషూట్ తో ఆకట్టుకుంటోంది. బాడీ టైట్ ఫిట్ డ్రెస్ లో గ్లామర్ ను వెదజల్లింది. యంగ్ లుక్ తో స్లిమ్ ఫిట్ అందంతో మైమరిపించింది. అయితే కాజల్ అగర్వాల్ నాలుగు పదుల వయస్సులోనూ ఇంత బ్యూటీఫుల్ లుక్ లో మెరుస్తుండటంతో అభిమానులు పొగడ్తలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను లైక్స్, కామెంట్లతో నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు.

అయితే, కాజల్ అగర్వాల్ 2020లోనే తన స్నేహితుడైన గౌతమ్ కిచ్లును పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కొడుకు నీల్ కిచ్లుకు జన్మనిచ్చి తల్లిగా ప్రమోషన్ పొందింది. కాగా, తన పెళ్లి, ప్రెగ్నెసి తర్వాత కాజల్ రూపసౌందర్యం కాస్తా మారిపోయింది. దీంతో కాజల్ మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటోషూట్ తో వింటేజ్ లుక్ లో మెరియడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆమె గ్లామర్ మెరుపులకు ఫిదా అవుతున్నారు. ఇక కాజల్ అగర్వాల్ చివరిగా 'ఇండియన్ 2' చిత్రంతో అలరించింది. ప్రస్తుతం 'సికందర్', మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు ఇండియన్ 3, ది ఇండియా స్టోరీ వంటి చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గురంలో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మామూలు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఎదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పోగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్థం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్మగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్మగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com